ఉన్నా-ట్రంకాల్స్ సరిగా దొరకాలంటే ఆపరేటర్ అనే జీవిని ప్రసన్నం చేసుకోవడ మెంత ముఖ్యమో వాళ్లకు బాగా తెలుసు.

ఆపరేటర్ల నవమాన పరిచినట్టు మాట్లాడినా.... వాళ్లకు వారవారం గుట్టుచప్పుడు కాకుండా మామూళ్ళందివ్వక పోయినా, లాభం సంగతి దేవుడెరుగు- బ్రోకర్ వ్యాపారం హల్లికి హల్లి సున్నకు సున్న.

అందులోనూ మాటల చాతుర్యంతో అమ్మిని బమ్మి బమ్మిని తిమ్మి చేయగల వసంతరావుతో కలిసుండడం చాలా అవసరమ న్న సంగతి గూడా తెలుసు-వ్యాపారస్తులకు.

బ్రోకర్ వ్యాపారి స్కూటర్ మీదెక్కి ఎంచక్కా పార్టీలలో పాల్గొనేవాడు ఇతరుల స్కూటరెక్కడం నామోషీగా తోచిందేమో అదే వ్యాపారిని స్కూటర్ కొనియ్యమన్నడు-వారం మామూళ్ల కింద తీర్చేస్తానని ఇంకేముంది... సొంత స్కూటర్ ఇంటిముందు వాలింది.

ఉదయం ఎలుకలా డ్యూటీకెళ్లి రాత్రికి ఏనుగు మీదెక్కి వచ్చేవాడు.

ఆపరేటర్లందరూ ఇలాగే ఉన్నారా అనే అనుమాన మొచ్చిందోసారి అబ్బే వాళ్ళకంత చాకచక్యం లేదనిపించింది. వాళ్ల చేతగాని తనానికి నవ్వొచ్చింది గూడా

“జీవితమంటె ఒక పూలబాట బాలూ! ఇలా డ్యూటీ కొచ్చి అలా ఇంటికెల్తే థ్రిల్లేముంది?” అన్నాడు బాలరాజనే ఆపరేటర్తో అతన్ని గూడా తన బాటకు మళ్లించాలని.

‘నేను కేవలం జీతంతో తృప్తిపడే వాణ్ని. నాకలాంటివి

